ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


సోమవారం 30 డిసెంబర్ 2024 , పేజీలు 03


### ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల

# సర్వేలో పాల్గొన్న నాయకులు

**బెల్లంపల్లి డిసెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల మేనిపోస్టులో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అడుగు వేసిందని,అందులో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు లో ఇంటింట చేపడుతున్న ఇందిరమ్మ సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ యువజన ప్రధాన కార్యదర్శి బుకాల రంజిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లెంకల



సన్నియాదవ్, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ఏమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వంలో 31వ వార్డులో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ సర్వేకు ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అందరికి ప్రభుత్వ పథకాలు అందచేస్తారని అన్నారు.సర్వేలో వార్డు ప్రజలు నల్మల శ్రీనివాస్,శ్రీకాంత్,మురళి తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను

# చర్చలకు పిలువకపోతే,కలెక్టరేట్లను ముట్టడిస్తాం

## -బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత 20 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఉద్యోగులకు సంఘీభావం తెలుపారుఈ సందర్బంగా రఘునాథ్ మాట్లాడుతూ గత 20 రోజులుగా ఎస్ ఎస్ ఏ




ఉద్యుగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం అని,జిల్లాలో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు ఎందుకు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగులను రెండు రోజుల్లో చర్చలకు పిలువకపోతే బీజేపీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు,సత్రం రమేష్, బేతు రవి,గడ్డం స్వామి రెడ్డి,కిషోర్,వంశీ, మనీష్,తదితరులు పాల్గొన్నారు.

### మీ భవిష్యత్ తరాలు మారాలన్న

# అభివృద్ధి చెందాలన్నా చదువు ఒక్కటే మార్గం

**- ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు- పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండలం మంగి గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ - పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత మారుమూల ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్ - ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, 500 దుప్పట్లు, - 10 వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు పెన్నులు, మందుల పంపిణీ - సహకరించిన ఆసుపత్రి వైద్య బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

చదువు ద్వారా మాత్రమే జీవితాలలో వెలుగులు నింపవచ్చని, భవిష్యత్తు తరాలు మారుతాయని, అభివృద్ధి బాటలో నడవడానికి తోడ్పాటు అవుతుందని, కాబట్టి చదువును ఎవరు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరిని చదివించాలని, చదువు ద్వారా



మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానాలకు చేరుతారని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో తీర్యాని పోలీసుల ఆధ్వర్యంలో మంగి గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ( మిగితా..2లో )

### అక్రమంగా తరలిస్తున్న

# టేకు కలప పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

**ఇచ్చోడ, 29 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో ఆదివారం తెల్లవారు జామున 3.00 గంటల సమయంలో దుండగులు సిరిచెల్మా గ్రామం వైపు నుండి హరినాయక్ తాండా అడ్డదారి మార్గంలో ఇచ్చోడా వైపు అక్రమంగా సైకిల్ మోటర్




పై రూ.లు 27,200/= విలువైన 12 టేకు సైజులు తరలిస్తుండగా రాత్రి గస్తీలో కాపుకాసి పట్టుకున్నట్లుగా ఆదిలాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ రేంజ్ అధికారి గంటల శ్రీనివాస్ రెడ్డి తెలిపినారు, దుండగులు పారిపోగా కలపను మరియు కలప తరలిస్తున్న బైక్ మరియు దుండగులకు అధికారుల సమాచారం తెలిపే పైలట్ సైకిల్ మోటారులను స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేసి దుండగుల వివరాల కొరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సజన్ లాల్, విశ్వజిత్, నౌసిలాల్, శివచరణ్ బీట్ అధికారులు, సాయి డ్రైవర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

**గుడిహత్నూర్: డిసెంబర్: 29 మేజర్ సూర్య న్యూస్:**

తోషం మాజీ ఎంపిటిసి జాదవ్ బొప్యా నాయక్ ఇటీవల మరణించడంతో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఎంపీ గోడం నగేష్ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట




ఏఐసిసి సభ్యుడు నరేష్ జాదవ్, నాయకులు వామన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ,కరాటే పోటీలలో పతకాలు సాధించిన అభ్యాస గురుకులం విద్యార్థులు

**సోన్ డిసెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో ఆదివారం రోజున నిర్వహించిన నేషనల్ లెవెల్ యోగ, కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో సోన్ మండల కేంద్రంలోని అభ్యాస గురుకులం పాఠశాల విద్యార్థులు యోగలో 2 బంగారు, 2 వెండి, 1 కాంస్య పతకాలు సాధించారు. అలాగే కరాటేలో 6 బంగారు, 8 వెండి, 2 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను, యోగ మాస్టర్ చరణ్, కరాటే మాస్టర్ చిరంజీవి, నర్సయ్యలను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ అభినందించారు.



సూర్య

సోమవారం 30 డిసెంబర్ 2024

### మీ భవిష్యత్ తరాలు మారాలన్న

# అభివృద్ధి చెందాలన్నా చదువు ఒక్కటే మార్గం





## - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**మొదటి పేజీ తరువాయి...**

మంగి చుట్టుపక్క గ్రామాల నుంచి పటేళ్లు, సార్ మెడిలు, ఆదివాసి ప్రజలు సుమారు 1000 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. ఈ మధ్యకాలంలో చూస్తున్న మరణాలలో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నట్లు ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని ప్రతి ఒక్కరూ దృఢ మనోధైర్యంతో ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఇదివరకే మంగి గుండాల వరకు రోడ్డు నిర్మించినట్టు తెలియజేశారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని,తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మెగా వైద్య శిబిరంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.వైద్య సేవలు అందించడానికి వచ్చిన మేడి లైఫ్ హాస్పిటల్, అవని హాస్పిటల్, రోజితాస్ స్కిన్ క్లినిక్, పవన్ ఆప్టికల్స్ , సిరి ఇఎన్టి హాస్పిటల్ డాక్టర్ల బృందానికి ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్, రెబ్బెన సీఐ బుద్దె స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వజి అనిల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్, ఎస్ఐ మాధవ్ గౌడ్, మేడి లైఫ్ హాస్పిటల్ (మంచిర్యాల్) డాక్టర్ కుమార్ స్వామి(చేస్ట్ ఫిజీషియన్),డా శ్రీధర్ (ఆర్తో),డావినయ్ (జనరల్ సర్జన్), డా ప్రసన్న(గైనకాలజిస్ట్) ,డా శ్రేయ(బిడిఎస్), అవని హాస్పిటల్ డా రఘువంషి(పీడియాట్రిక్స్), సిరి ఈఎన్టి హాస్పిటల్ డా శ్రీధర్ బాబు, రోజితాస్ స్కిన్ క్లినిక్ డా రోజిత(డేర్మటాలజీ ),పవన్ ఆప్టికల్స్ డా,కావ్య ,పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

---

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



- ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు - పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా
- శృతి మించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన తెలియజేశారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్ఫోర్స్, షీ టీమ్స్తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు.ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 1 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు.ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు.ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.అలాగే వేగంగా వాహనాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని తెలిపారు.రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు.అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ప్రత్యేక నిఘా నిమిత్తం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎవరైనా పశువులను అక్రమంగా రవాణా చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.పోలీసు వారు విధించే అంక్షలను ఎవరైన అతిక్రమించినా,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలియజేశారు.

---

### వ్యవసాయ శాఖలో

# టీఎన్జీవో సభ్యత్వ నమోదు.

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్లు దాదాపు 32 మంది ఆదివారం టీఎన్జీవో సభ్యత్వము తీసుకున్నారు.నాన్ గజెట్టెడ్ ఉద్యోగులందరూ టీఎన్జీవో సభ్యత్వము తీసుకున్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,యూనిట్ సభ్యులు ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు.




---

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, సొసైటీ డీసీఎంఎస్ ఐర నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ మహమ్మద్, స్వర్ణ మాజీ నీటిపారుదల శాఖ చైర్మన్ ఒలత్రి నారాయణరెడ్డి,పదిరే లక్ష్మారెడ్డి, అడ్వకేట్ నవీన్ రెడ్డి, సింగం బోజా గౌడ్, జగదీశ్వర్, ఓలత్రి రాజు, బింగి పోతున్న, సత్యపాల్ రెడ్డి, లింగారెడ్డి, కాశీనాథ్,తదితరులు పాల్గొన్నారు.




---

# టీఎన్జీవో భవన్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**




మంచిర్యాలలో జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో భవన్లో ఆదివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలోభారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడిన మహనీయులు మన్మోహన్ సింగ్ అని,ఆయన భారతదేశానికి ప్రధానిగా చేసిన సేవలపై కొనియాడుతూ, వారి మార్గంలో అందరూ నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు కేజియా రాణి,రాంకుమార్, జాయింట్ సెక్రటరీ సునీత,ప్రభు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్,పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, కార్యవర్గ సభ్యులు కుమార్, రోశయ్య, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,ఉపాధ్యక్షులు ప్రకాష్ ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అట్టహాసంగా జాతీయ కరాటే, యోగా పోటీలు ప్రారంభం

**బెల్లంపల్లి, డిసెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జాతీయ కరాటే,యోగా చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పోటీల నిర్వహణ కమిటీ చైర్మన్



ఎనగందుల వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మేరకు జ్యోతి వెలిగించి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా వ్యక్తిగత రక్షణకు తోడ్పడుతుందని, యోగ పాటించడం ద్వారా ప్రతినిత్యం ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గెలుపు ఓటములను స్పూర్తిగా తీసుకొని గెలుపు కొరకు ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు. దేశంలోని మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన దాదాపు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కారుకూరి రామచందర్, మున్సిపల్ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, టిపిసిసి సభ్యుడు చిలుముల శంకర్,రిటైర్డ్ సీబీసీఐడీ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్,రాష్ట్ర కరాటే మాస్టర్లు తగురుపు శంకర్, మల్లాలరాజేష్, విజ్జగిరిరవి, నారాయణ, శిరీష,తో పాటు పెద్ద సంఖ్యలో కరాటే, యోగ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరాలో చేరిన పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మాదిగ హక్కుల



దండోరా పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుశనపల్లి రజలింగు, గోగర్ల శేఖర్, కాంపల్లి సతీష్, మెరుగు స్వామి,ఇప్ప నరేష్, మాదిగ హక్కుల దండోరా చేరారు. వారిని రాష్ట్ర నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా జాతి పట్ల జాతి ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ నుండి మాదిగ హక్కుల దండోరాలో చేరిన నాయకుల అనుభావాన్ని వారి ఆలోచనలను ఉద్యమ బలోపేతానికి వినియోగించి మా జాతి ఐక్యత కోసం, హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## 31 డిసెంబర్ వృధా ఖర్చు వద్దు. .మీరు పేదలకు చేసే సహాయమే ముద్దు

### -మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

**లోకేశ్వరం,డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**
రానున్న డిసెంబర్ 31న(ఫుల్ దావత్)మందు,విందుతో హల్ చల్ చేస్తారు.ఇంకా కొన్నిచోట్ల అయితే డిజెలు, టపాసులు,భారీ సౌండ్ సిస్టంతో విచ్చల విడిగా ఖర్చు చేస్తుంటారు.వీటికి అయ్యే దుబారా డబ్బులతో ఒక ప్రభుత్వ స్కూల్ పిల్లలకు నోట్ బుక్కులు,సమీపంలోని నిరుపేదలకు,అనాధలకు అన్నదానం చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు యువతకు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ కార్యకర్త తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జన్నారం,డిసెంబరు29,సూర్య మేజర్ న్యూస్**
జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షాకీర్ తండ్రి అమర్ హుస్సేన్ అంత్యక్రియల్లో ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. అమర్ హుస్సేన్ గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి కోసం సౌదీకి వెళ్లి అక్కడ అనారోగ్య బారినపడి పని వదులుకొని మూడు నెలల క్రితం కవ్వాల్ గ్రామానికి చేరుకున్నారు. అప్పటినుంచి అమర్ హుస్సేన్ అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. శనివారం రాత్రి ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హుటాహుటిన కవ్వాల్ గ్రామానికి చేరుకొని గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులతో కలిసి అంత్యక్రియలలో పాల్గొన్నారు. అమర్ హుస్సేన్ మృతదేహానికి నివాళులర్పించారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులను వెడ్మ బొజ్జు పటేల్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, కో ఆప్షన్ మాజీ సభ్యులు ముస్వర్ అలీ ఖాన్, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, రియాజుద్దీన్, పసివుల్లా, దుర్గం లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.



### గ్రామ అభివృద్ధికై

## ఊరి ప్రజలందరూ ఏకతాటిపై ఉండాలి

### - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


**బోథ్, డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు యాల్ల లింగారెడ్డి ఆలోచనతో మన ఊరు కౌఠ బి 2025 క్యాలెండర్



ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా గ్రామంపైనే క్యాలెండర్ రూపకల్పన చేసి ఉచితంగా గ్రామంలో ప్రతి కుటుంబానికి అందజేయాలని వచ్చిన గొప్ప ఆలోచన అని యాల్ల లింగారెడ్డికి గ్రామంపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని, గ్రామంలో ప్రతీ ఒక్కరికీ గ్రామంపై ప్రేమ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అందరూ ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని ఎలాంటి అవసరం ఉన్న మీ అన్నగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామంలో శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి గుడి నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తానని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి - గంజాయి,డ్రగ్స్ వినియోగం పై ఉక్కుపాదం,న్యూ ఇయర్ వేడుకల్లో వినియోగిస్తే కఠిన చర్యలు - 31 రాత్రి విస్తృతంగా తనిఖీలు...నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు - నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ డిసెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**
నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఈనెల 31న రాత్రి నిర్మల్ జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ వంటి పట్టణాలతోపాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు.



## ఘనంగా సిపిఐ పతాక ఆవిష్కరణలు

**మందమర్రి, డిసెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**
సిపిఐ శత వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ గావించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాను సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ 100 సంవత్సరాల శత వార్షికోత్సవాలను పురస్కరించుకుని కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్, ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సైలేంద్ర సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకే దక్కుతుందని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26 న పార్టీ ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని వారు



స్పష్టం చేశారు. దున్నే వానికే భూమి దక్కాలనే లక్ష్యంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని వారు గుర్తు చేశారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు కొనసాగించారని, త్యాగాలు పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ ఒక్కటే అని అన్నారు. దేశంలో పేదరికం ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా పోరాడుతునే ఉంటుందన్నారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందని దీనిని రూపుమాపాలంటే దేశంలో ఉన్న 30 శాతం యువత ముందుకు వచ్చి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని వారు కోరారు. అంతే కాకుండా పట్టణంలో భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నాయకులు అమరజీవి విటి అబ్రహం నాయకత్వంలో పోరాటం చేసి భూస్వాముల భూములను పేదలకు ఇప్పించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. గడచిన 99 ఏళ్ల కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు మహత్తర విజయాలకు సిపిఐ ప్రతీకగా నిలిచిందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు బండారి రాజేశం, ప్రేమ్ లాల్, వెల్దీ ప్రభాకర్, పెద్దపెల్లి బానయ్య, ఎండి రసూల్, ఆంటోనీ, దినేష్, జి సుదర్శన్ రెడ్డి, ఎగ్గేటి రాజేశ్వరరావు, రాజేష్ కుమార్ యాదవ్, ఊరకొండ శ్రీకాంత్, అజయ్, టేకుమట్ల తిరుపతి, సీహెచ్చి శర్మ, కన్నం వేణు, జువాజి శ్రీనివాస్, పి కుమార్, మహిళా నాయకురాళ్ళు బొల్లం పూర్ణిమ, బియ్యాల పద్మ, ఎలిగేటి వజ్ర తదితరులు పాల్గొన్నారు.